# 18వ శతాబ్దానికి చెందిన చారిత్రక ప్రసిద్ధిగాంచిన ప్రాచీన ఆలయం చీకటి వెంకటేశ్వర ఆలయం



**-ఇక్కడ భారీ స్తంభాలు విజయనగర సామ్రాజ్యం తర్వాత నాటి శిల్పకళ శైలిని ప్రతిబింబిస్తాయి- ఆంగోత్ కృష్ణా నాయక్**

**-ఈ ఆలయం గొప్ప చరిత్రక ప్రాముఖ్యతతో కలిగి ఉంది ప్రభుత్వం అభివృద్ధి చేయాలి- బండారు మనుదీప్**

**-రంగారెడ్డి జిల్లాకు మరో తిరుమల తిరుపతి ఆలయ క్షేత్రం- గొల్లూరి గణేష్ సాగర్**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మన వార్త మిర్రర్ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పులిమామిడి గ్రామంలో వెలిసిన శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి ఆలయం 18వ శతాబ్దానికి చెందిన చారిత్రక ప్రసిద్ధిగాంచిన ప్రాచీన ఆలయం. ఈ ఆలయం గర్భంలో అండర్ గ్రౌండ్ (గర్భగుడి) చీకటిగా ఉండే ప్రత్యేకమైన గృహ నిర్మాణ శైలి కలిగి ఉండడం వల్ల దీనిని "చీకటి వెంకటేశ్వర స్వామి ఆలయం" అని పిలుస్తారు. ఈ ఆలయంలో ప్రధాన గర్భగుడి "భూగర్భంలో ఉంటుంది" ఇక్కడికి వెళ్లడానికి మెట్లు ఉంటాయి మరియు గర్భగుడి పూర్తిగా సహజమైన గృహను తలపించేలా మూసివేయబడి ఉంటుంది నిర్మాణ శైలి ఇక్కడి పైకప్పులు మరియు భారీ స్తంభాలు విజయనగర సామ్రాజ్యం తర్వాత నాటి శిల్పకళా శైలిని ప్రతిబింబిస్తాయి ఇది హైదరాబాదుకు సుమారు 40 కిలోమీటర్ల దూరంలో మహేశ్వరం ప్రాంతంలో పులిమామిడి గ్రామం వద్ద ఉంది చారిత్రక నేపథ్య పురాతన కాలం నాటి ఈ ఆలయం కొంతకాలం పాటు సరైన ఆదరణ లేక కాలక్రమమైన అరుదైన చారిత్రక గృహాలయంగా మిగిలిపోయింది స్థానిక భక్తులు నమ్మకం ప్రకారం ఈ ప్రాంతం గొప్ప చారిత్రక ప్రాముఖ్యతను కలిగి ఉంది. పండుగ సమయాల్లో చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ బహ్హబసంఖ్యలో స్వామివారిని దర్శించుకుని వారి ముక్కులను తీర్చుకుంటారు.



### ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి -ఆంగోత్ కృష్ణ నాయక్

పురాతన ఆలయాలను పరిరక్షించి అభివృద్ధి చేయాలని మన సంస్కృతిని చారిత్రక వైభవాన్ని కాపాడుకోవాలని తెలిపారు భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు, అంజన డెవలపర్స్ సిఎండి కృష్ణ నాయక్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చీకటి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఆలయ గర్భగుడి ప్రకారాలు దెబ్బ తినకుండా నిపుణుల సలహాలతో పునరుద్ధరణ చేయాలని తెలిపారు నిత్య పూజలు రక్షణ వ్యవస్థ భక్తులకు తాగునీరు రవాణా వంటి మౌలిక వసతులు కల్పించాలని. భక్తుల కోసం రోడ్లు విశ్రాంతి గదులు మరుగుదొడ్లు నిర్మించాలని తెలిపారు.

### భ్రమరాంబికా ప్రాపర్టీస్ అధినేత బండారు మనుదీప్ మాట్లాడుతూ

చీకటి వెంకటేశ్వర స్వామి ఆలయ చరిత్రను భావితరాలకు తెలియజేస్తూ టూరిజం అభివృద్ధి చేయాలని అన్నారు ప్రముఖ రియాల్టర్ భ్రమరాంబిక ప్రాపర్టీస్ అధినేత బండారు మనుదీప్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రంగారెడ్డి జిల్లాకి మరో తిరుమల తిరుపతి దేవస్థానంగా పేరుగాంచిన ఈ ఆలయాన్ని ప్రభుత్వం తక్షణం యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. 18వ శతాబ్దానికి చెందిన చారిత్రక ప్రసిద్ధిగాంచిన ప్రాచీన ఆలయాన్ని నూతన పునర్నిర్మాణం చేపట్టి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రముఖ రియాక్టర్ బండారు మనుదీప్, ఆంగోత్ కృష్ణా నాయక్, ప్రముఖ వ్యాపారవేత్త మల్లారెడ్డి , సీనియర్ జర్నలిస్ట్ గణేష్ సాగర్, నందిపల్లి అరవింద్ పాల్గొన్నారు



# కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ

**-"మానవ సేవే... మాధవసేవ అనే స్ఫూర్తితో నిరంతర సేవా కార్యక్రమాలు- డా, కపిల్ కుమార్ అగర్వాల్**





మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

వనస్థలిపురం చింతలకుంట పల్లవి గార్డెన్ సమీపంలో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ ఆదేశానుసారం అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారుగా 800 మంది పాద చారిలు, నిరుపేదలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా సంస్థ అధినేత డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో కృష్ణ గోపాల్ సేవాసమితి నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రక్తంతో రాసిన స్వాతంత్ర్య గాథ - మరవని అమరవీరుల త్యాగం

**-సమయం ఇవ్వండి 15 ఆగస్టు వేడుకల కోసం**



శంకర్ పల్లి ఆగస్టు 12 వార్త మిర్రర్

బ్రిటిష్ మూకల నుండి భరతమాతకు విముక్తి కలిగించాలని, దేశభక్తులు ప్రాణాలిచ్చారని, మీరు 15 ఆగస్టు జెండా వేడుకల కోసం సమయం ఇవ్వాలని భాజపా తెలంగాణ ఎండోమెంట్ సెల్ ధార్మిక సంస్థ రంగారెడ్డి రూరల్ జాయింట్ కన్వీనర్ ఆర్. సతీష్ కుమార్ (నరేష్ కుమార్), శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు పిలుపునిచ్చారు.ప్రియతమ భారత ప్రధాని పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా'లో భాగంగా బుధవారం నాడు శంకర్ పల్లిలోని గుడిసెవాసులను కలిసి, దేశభక్తి మరియు వారి త్యాగాల విషయమై అవగాహన కల్పిస్తూ తెలపడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ శనివారం జరిగే జెండా పండుగకు హాజరై జాతీయ పతాకానికి వందనం చేయాలని పేర్కొన్నారు. "ఏ తల్లి నిన్ను కన్నదో ఆ తల్లినే కన్న భూమి గొప్పదిరా" అన్న నిజాల్ని ప్రతి భారతీయుడు గుర్తించాలన్నారు. ముఖ్యంగా నేటి యువతరం, యువకులు, విద్యార్థినులు, పిల్లలు... ప్రతి ఒక్కరూ కూడా కులమతాలకు అతీతంగా జెండా పండుగకు హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి. నరసింహారెడ్డి పాల్గొన్నారు.






## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిస్టిక్ చైల్డ్ ప్రొడక్షన్ యూనిట్

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 12( వార్త మిర్రర్ ): నారాయణపురం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ( డి సి పి యు ), మరియు "స్కోప్(ఎన్ జి ఓ ) సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో. జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ ఎం. మత్స్యగిరి మాట్లాడుతూ . బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ, బాలల హక్కులు పరిరక్షణ, మరియు 1098, 112, తదితర టోల్ ఫ్రీ నెంబర్ల గురించి బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. పి ఓ సి ఎస్ ఓ చట్టం గురించి,సైబర్ నేరాలు, డ్రగ్స్ గురించి మరియుగుడ్ టచ్, బాడ్ టచ్, మానసిక , శారీరక వేధింపులు ఎదురైనప్పుడు విద్యార్థినీలు అనుసరించాల్సిన పద్ధతులు , మెలకువలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం విద్యార్థినీల చేత బాల్య వివాహాల నిర్మూలన కొరకు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. మరియు టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్స్ లాంచింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రమాదేవి , స్కోప్ సంస్థ ప్రతినిధి బి.నరసింహా రాజు ,పాఠశాల ఉపాధ్యాబృందం, పాఠశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావాలి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 12

సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని గ్రంథాలయ ఆవరణలో లయన్స్ క్లబ్ సభ్యులు పిచ్చి మొక్కలు తొలగించి పరిసరాలను పరిశుభ్రపరచారు. సమాజ సేవలో యువతను భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నాము అన్నారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయానికి కాంపిటేటివ్, పఠన పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, బొడ్గం అంజిరెడ్డి, బొమ్మకంటి నవీన్, ఆడెపు రాం ప్రసాద్, గంట్యాల ప్రవీణ్,పులి రమేష్, గ్రంథాలయ నిర్వాహకులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతో ఏకాగ్రత.. మానసిక ప్రశాంతత ప్రగతిలో విద్యార్థులకు ఆనాపానసతి ధ్యానం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 12

విద్యార్థుల్లో ఏకాగ్రత, మైండ్‌ఫుల్‌నెస్, మానసిక ప్రశాంతతను పెంపొందించేందుకు రాయికల్‌లోని ప్రగతి హైస్కూల్ ఐఐటీ అకాడ మీలో 9వ,10వ తరగతి విద్యార్థులకు ధ్యాన విద్యార్థి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఆనాపానసతి ధ్యానంపై అవగాహన కల్పించి, ధ్యాన సాధన చేయించారు. ధ్యానం చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉండటంతోపాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, ఆలోచనలను క్రమబద్ధీకరించు కోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, మైండ్‌ఫుల్‌నెస్‌ను పెంపొందించు కోవడంలో ఎంతో దోహదపడుతుందని విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన మనస్సుతో చదువుపై దృష్టి కేంద్రీకరించేందుకు ధ్యానం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రగతి హైస్కూల్ ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులలో విద్యా ప్రగతితోపాటు మానసిక వికాసం కూడా ఎంతో ముఖ్యమన్నారు. ప్రతిరోజూ కొంత సమయాన్ని ధ్యానానికి కేటాయించడం ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు నిత్యం ధ్యానం చేయడాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, ధ్యాన కేంద్రం ప్రతినిధులు శైలజ, లత, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్లీపూర్ ప్రభుత్వ పల్లె దవఖాన కు స్టీల్ రైలింగ్ బహుకరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 12

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం లోని ప్రభుత్వ పల్లె దవఖాన పేషంట్ల సౌకర్యార్థం మెట్లకు రూ. 12,000/- విలువగల స్టీల్ రైలింగ్ మెడికల్ ఆఫీసర్ కోరిక మేరకు అల్లిపూర్ గ్రామీణ వైద్యులు చేయించినారు. ఈ సందర్భంగా అల్లీపూర్ ఆర్ఎంపి వైద్యులను మెడికల్ ఆఫీసర్ తో పాటు సర్పంచ్, గ్రామస్తులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్, మండల మెడికల్ ఆఫీసర్ సతీష్, డాక్టర్ సుప్రియ, సర్పంచ్ ఏంబారి గౌతమి వెంకటేష్, మాజీ ఎంపిటిసి బాలే చంద్రశేఖర్, బాలే రాజేందర్, ఆర్ఎంపీ వైద్యులు మోర గణేష్, పొట్టవత్తిని నాగభూషణం, యాదవ నేని రాజలింగం, అజయ్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు సతీష్, మంద రవి, అత్తినేని రాజన్న, ఆశ వర్కర్లు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, పల్లె దవఖాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాక్టీరియా వైవిధ్యం -- మానవ సంక్షేమంలో వాటి పాత్ర




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూలై 12 శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి), కరీంనగర్‌లో బి.ఎస్సీ తృతీయ సెమిస్టర్ విద్యార్థులకు "బాక్టీరియా వైవిధ్యం, మానవ సంక్షేమంలో వాటి పాత్ర" అనే అంశంపై విస్తృత ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) వృక్షశాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ ఏ. శైలజ ముఖ్య వక్తగా హాజరై, బాక్టీరియాల వైవిధ్యం, నిర్మాణం, వర్గీకరణ, జీవావరణ వ్యవస్థల్లో వాటి ప్రాధాన్యత, మానవ జీవితంలో వాటి ఉపయోగాలు, ఆధునిక పరిశోధనల్లో బాక్టీరియాల పాత్రపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. డాక్టర్ శైలజ మాట్లాడుతూ బాక్టీరియాలు కేవలం వ్యాధులను కలిగించే సూక్ష్మజీవులు మాత్రమే కాదని, మానవ ఆరోగ్యం, వ్యవసాయం, ఆహార ఉత్పత్తి, ఔషధ తయారీ, పర్యావరణ పరిరక్షణ, పారిశ్రామిక ఉత్పత్తులు, జీవసాంకేతిక విజ్ఞాన రంగాల్లో ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. మానవ శరీరంలో నివసించే వివిధ సూక్ష్మజీవులు ఆరోగ్యం, జీర్ణక్రియ, రోగనిరోధక వ్యవస్థ, జీవక్రియలపై ప్రభావం చూపుతాయని, ముఖ్యంగా జీర్ణాశయంలోని సూక్ష్మజీవ సముదాయంపై ప్రస్తుతం విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుత శాస్త్రీయ పరిశోధనల్లో సూక్ష్మజీవ సముదాయాల అధ్యయనం, సూక్ష్మజీవుల జన్యు పదార్థాల విశ్లేషణ, జన్యు మార్పిడి, ప్రయోజనకర సూక్ష్మజీవుల వినియోగం, జీవ కాలుష్య నివారణ, సూక్ష్మజీవుల ద్వారా ఉపయోగకరమైన పదార్థాల ఉత్పత్తి వంటి రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. బాక్టీరియాలను ఉపయోగించి ఎంజైములు, విటమిన్లు, సేంద్రీయ ఆమ్లాలు, ఔషధ పదార్థాలు, పారిశ్రామికంగా ఉపయోగపడే జీవ పదార్థాలను తయారు చేస్తున్నారని వివరించారు. వ్యవసాయ రంగంలో ప్రయోజనకరమైన బాక్టీరియాలు నేల సారవంతతను పెంచడంలో, మొక్కల పెరుగుదలను ప్రోత్సహించడంలో, పంటల దిగుబడిని మెరుగుపరచడంలో సహాయపడుతున్నాయని తెలిపారు. వాతావరణంలోని నత్రజనిని మొక్కలకు అందుబాటులోకి తీసుకురావడం, నేలలోని పోషకాలను మొక్కలు సులభంగా గ్రహించే విధంగా మార్చడం, మొక్కల వేర్ల వద్ద పెరుగుదలను ప్రోత్సహించడం వంటి ప్రక్రియల్లో బాక్టీరియాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సహజ, సుస్థిర వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడంలో జీవ ఎరువులుగా ఉపయోగించే ప్రయోజనకరమైన బాక్టీరియాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని వివరించారు. కలుషితమైన నేల, నీరు, పారిశ్రామిక వ్యర్థాలను సూక్ష్మజీవుల సహాయంతో శుద్ధి చేసే జీవ కాలుష్య నివారణ పద్ధతుల్లో కూడా బాక్టీరియాల ప్రాధాన్యతను వివరించారు. కొన్ని బాక్టీరియాలు చమురు కాలుష్యం, పారిశ్రామిక వ్యర్థాలు, కొన్ని విషపూరిత పదార్థాలను విచ్ఛిన్నం చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉండటంతో పర్యావరణ పరిరక్షణలో వాటి వినియోగంపై విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. మానవ ఆరోగ్యానికి ప్రయోజనం కలిగించే కొన్ని బాక్టీరియాలను ప్రయోజనకర సూక్ష్మజీవులుగా ఉపయోగిస్తున్నారని, ఇవి జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జీర్ణక్రియకు సహాయపడడంలో, శరీరంలోని సూక్ష్మజీవ సమతుల్యతను కాపాడడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని వివరించారు. అదే సమయంలో యాంటీబయాటిక్ మందులను అవసరానికి మించి లేదా వైద్యుల సలహా లేకుండా ఉపయోగించడం వల్ల మందులకు లొంగని బాక్టీరియాలు పెరుగుతున్నాయని, ఇది ప్రపంచవ్యాప్తంగా ఒక ముఖ్యమైన ఆరోగ్య సమస్యగా మారుతోందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. యాంటీబయాటిక్ మందులను వైద్యుల సూచన మేరకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. భవిష్యత్‌లో బాక్టీరియాల ఆధారిత పరిశోధనలు వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ, కొత్త ఔషధాల అభివృద్ధి, వ్యాధి నిర్ధారణ, సుస్థిర వ్యవసాయం, పర్యావరణ కాలుష్య నియంత్రణ, ప్రత్యామ్నాయ ఇంధనాల తయారీ, పారిశ్రామిక జీవ ఉత్పత్తుల అభివృద్ధి వంటి రంగాల్లో మరింత విస్తరించే అవకాశం ఉందని డాక్టర్ శైలజ తెలిపారు. తర్వాత ఆమెను వృక్ష శాస్త్ర విభాగం తరఫున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం వృక్షశాస్త్ర విభాగాధిపతి, పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ తిరుక్కోవేల శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, ప్రస్తుత శాస్త్రీయ పరిశోధనలు, ఆధునిక సాంకేతిక పరిణామాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఇటువంటి విస్తరణ ఉపన్యాసాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, పరిశోధనా ఆసక్తిని పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రౌతు రాధాకృష్ణ, డాక్టర్ ఎం.డి. తాహెర్ హుస్సేన్, డాక్టర్ పడాల తిరుపతి, కె. కళాజ్యోతి, డాక్టర్ శ్యామల చంద్ర, ఎం.డి. తాజుద్దీన్, ఎ. స్వరూప రాణి, తదితర అధ్యాపకులు, బి.ఎస్సీ తృతీయ సెమిస్టర్ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు కార్యక్రమాన్ని ఆసక్తిగా విని, బాక్టీరియాల వైవిధ్యం, మానవ ఆరోగ్యం, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, జీవసాంకేతిక విజ్ఞానానికి సంబంధించిన పలు అంశాలపై ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అధ్యాపకులు మాట్లాడుతూ ఇటువంటి విస్తరణ ఉపన్యాసాలు విద్యార్థులను ఆధునిక శాస్త్రీయ పరిశోధనలతో అనుసంధానం చేయడంతో పాటు, ఉన్నత విద్య, పరిశోధనా రంగాల్లో భవిష్యత్ అవకాశాలను గుర్తించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర

## జాతీయ స్ఫూర్తిని కొనసాగించాలి..

## బిజెపి రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యమ్.

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 12

దేశంలోని ప్రతి ఒక్కరిలో దేశభక్తి, జాతీయవాదం,దేశ ప్రజల్లో ఐక్యతను నింపడమే హర్ ఘర్ తిరంగా యాత్ర లక్ష్యమని బీజేపీ రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యమ్ అన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పెగడపల్లి మండల కేంద్రంలో తిరంగా యాత్ర నిర్వహించారు. బిజెపి నాయకులు కార్యకర్తలు జాతీయ జెండాలు చేతబూని పుర వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు పార్టీలకు అతీతంగా దేశంలోని అన్ని గ్రామాల్లో తిరంగా యాత్ర నిర్వహించి జాతీయ జెండా గౌరవాన్ని కాపాడాలని ప్రతి ఒక్క భారతీయుడు వారి వారి ఇండ్లపై జాతీయ జెండా ఎగరేయాలని స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన సమరయోధులను స్మరించుకుని వారి త్యాగాలను దేశ ప్రజలకు తెలియజేసేలా దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర నిర్వహిస్తుంది అన్నారు. జాతీయ జెండా మన జాతీయ గౌరవానికి ప్రత్యేక మాత్రమే కాదని కోట్లాది భారతీయులను ఒకే తాటిపైకి తీసుకువచ్చే దేశ ఐక్యతకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు గంగుల కొమురెల్లి, ప్రధాన కార్యదర్శులు తోడేటి గట్టయ్య, కోట మల్లేశం, కొత్తూరి బాబు, బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కుల హరీష్, ఓబీసీ మండల అధ్యక్షులు కూన కుమార్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు అజ్మీర ఇంద్రా నాయక్, దళిత మోర్చా మండల అధ్యక్షులు తడగొండ శ్రీనివాస్, మండల నాయకులు చింతకింది కిషోర్, తడగొండ అంజన్న, నేదరి సాయి కృష్ణ, కన్నం పవన్ కుమార్, పూసాల సునీల్, పెద్ది భీరయ్య, గణవేని శేఖర్, పోతుగంటి రాజేశం, బూరుగు నిఖిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# శస్త్రచికిత్సల్లో డిజిటల్ విప్లవం

గచ్చిబౌలి వార్త మిర్రర్ : శస్త్రచికిత్సలను మరింత సమన్వయంతో, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏఐజీ ఆసుపత్రులు జాన్సన్ అండ్ జాన్సన్‌తో కలిసి 'పాలీఫోనిక్ సర్జరీ' సాంకేతికతను అమలు చేయనున్నట్లు ప్రకటించింది. శస్త్రచికిత్సల వీడియోల భద్రపరిచడం, సమీక్ష, వైద్య బృందాల మధ్య సహకారం, శిక్షణ, అనుభవాల పంచుకోవడం వంటి అంశాలను ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకురావడమే ఈ విధానం లక్ష్యమని తెలిపింది. భారత్‌తోపాటు ఆసియా–పసిఫిక్ ప్రాంతంలో ఈ డిజిటల్ వ్యవస్థను అమలు చేస్తున్న తొలి కేంద్రాల్లో ఏఐజీ ఆసుపత్రులు ఒకటిగా నిలవనున్నాయి. శస్త్రచికిత్సకు ముందు ప్రణాళిక, నిర్వహణ, అనంతర సమీక్ష, అభ్యాసం, మెరుగుదల వంటి అన్ని దశలను అనుసంధానించేలా ఈ వేదికను రూపొందించారు. శస్త్రచికిత్స నిపుణులు, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది, వైద్య శిక్షణార్థులు, సమాచార సాంకేతిక నిపుణులు, ఆసుపత్రి నిర్వహణ బృందంతో కలిసి ఈ సాంకేతికతను వినియోగించి దాని ప్రయోజనాలను అంచనా వేయనున్నట్లు ఏఐజీ ఆసుపత్రులు వెల్లడించింది. ఈ సందర్భంగా ఏఐజీ ఆసుపత్రుల శస్త్రచికిత్స విభాగం డైరెక్టర్, చీఫ్ సర్జన్ డాక్టర్ జి.వి.రావు మాట్లాడుతూ శస్త్రచికిత్స అనేది ఆపరేషన్ థియేటర్‌లో జరిగే ప్రక్రియకే పరిమితం కాకుండా ప్రణాళిక, సమన్వయంతో కూడిన నిర్వహణ, సమీక్ష, అభ్యాసం, మెరుగుదలతో కొనసాగుతుందని తెలిపారు. 'పాలీఫోనిక్ సర్జరీ' ద్వారా వైద్య బృందాల మధ్య మెరుగైన సమాచార మార్పిడి, వేగవంతమైన అభ్యాసం, సమర్థవంతమైన శిక్షణ సాధ్యమవుతుందని, తద్వారా రోగులకు మరింత కచ్చితమైన, స్థిరమైన వైద్య సేవలు అందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. వైద్య నైపుణ్యంతో పాటు విద్య, పరిశోధన, డిజిటల్ ఆవిష్కరణలు, కృత్రిమ మేధ ఆధారిత వైద్య పరిష్కారాలను సమన్వయం చేయాలన్న ఏఐజీ ఆసుపత్రుల లక్ష్యంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వినియోగదారుల అభిప్రాయాలు, వైద్య విధానాల్లో అనుసంధానం, క్లినికల్ కనెక్టివిటీపై సేకరించే సమాచారంతో భవిష్యత్తులో వివిధ శస్త్రచికిత్స విభాగాలు, ఆసుపత్రుల కోసం మరిన్ని డిజిటల్ పరిష్కారాలను అభివృద్ధి చేయనున్నట్లు ఏఐజీ ఆసుపత్రులు వెల్లడించాయి.

# చందంపేటలో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష..

## ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి :

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్






చందంపేట ఆగస్టు 12 వార్త మిర్రర్::::చందంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పాల్గొని మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తి స్థాయిలో అందేలా అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని సూచించారు.ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం--ఆరోగ్యం, తాగునీరు, విద్యుత్, పౌరసరఫరాలు, ఉపాధి హామీ, మహిళా--శిశు సంక్షేమం, సంక్షేమ శాఖలు తదితర శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు.గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు దొండేటి మల్లారెడ్డి, బద్య నాయక్ , కిన్నెర హరికృష్ణ చందంపేట సర్పంచ్ ఎండి సాదిక్ డిఎల్పిఓ, ఎంపీడీవో, తహసీల్దార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని

## తెలిపిన రూరల్ సిఐ సతీష్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 12( వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలు నిర్వహించి,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేసిన నారాయణ పురం పోలీసులు.రూరల్ సిఐ సతీష్ రెడ్డి,ఎస్ ఐ సీత పాండు,వాహనాల్లో గంజాయి తరలించిన ,మద్యపానం సేవించి వాహనాలు నడిపిన, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపిన నారాయణపురం పోలీసులు .

# ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న హన్మంత్ వెంకటేష్ గౌడ్

## పుట్టినరోజు సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ



దేవరకొండ ఆగస్టు 11 వార్త మిర్రర్::

నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హన్మంత్ వెంకటేష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు దేవరకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ మున్సిపాలిటీలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి ఆయన చీరలను పంపిణీ చేసి ఆప్యాయతను చాటుకున్నారు.పుట్టినరోజు సందర్భంగా తమను గుర్తించి చీరలు అందజేసిన వెంకటేష్ గౌడ్‌కు మున్సిపాలిటీ సిబ్బంది హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.ఈ సందర్భంగా హన్మంత్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రజలతో మమేకమై, వారి సమస్యల్లో అండగా నిలిచి, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటమే మా కుటుంబం ప్రధాన లక్ష్యం. ప్రజాసేవను ఒక బాధ్యతగా భావిస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం" అని తెలిపారు. తన తండ్రి ఆశయ సాధన కోసం పనిచేస్తానని పేర్కొన్నారు.ప్రజా జీవితంలో పదవులు, హోదాల కంటే ప్రజల ఆదరణ, వారి ఆశీస్సులే నిజమైన బలం అని పేర్కొంటూ, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిండి మండల తహసీల్దార్ హన్మంత్ శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, దేవరకొండ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొని హన్మంత్ వెంకటేష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# క్యాన్సర్ వంటి మహమ్మారి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా ప్రతీ ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలి...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 12

క్యాన్సర్ వంటి మహమ్మారి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా ప్రతీ ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ప్రశాంతి రెడ్డి, స్థానిక నివాసితులు డి.శాన్వి, డి. సన్వీర్ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ?బుధవారం రోజున ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్ ముప్పు నుంచి రక్షణ పొందడంలో వ్యాక్సిన్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.డాక్టర్ ప్రశాంతి రెడ్డి సలహాతో శాన్వి 'గర్డాసిల్ 9' టీకా,ఆమె తమ్ముడు సన్వీర్ 'గర్డాసిల్ 4' టీకా వేయించుకున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ వయస్సు, ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యాధికారుల సలహాతో సమయానికి టీకాలు తీసుకోవాలని, వ్యాక్సినేషన్‌పై సమాజంలో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు..





# చౌటుప్పల్ మున్సిపాలిటీలో ని అర్హులైన వారందరికీ అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాలి

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు.ఎండి పాషా,




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 12

చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని పేద ప్రజలందరికీ,అర్హులైన వారందరికీ అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాలని బుధవారం రోజున మున్సిపాలిటీ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎండి పాషా మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు పెన్షన్లను డబల్ చేస్తానని హామీ ఇచ్చి, అధికారం రాగానే పేద ప్రజలను విస్మరించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నికి నిధులు లేవని చెప్పి వృద్ధాప్యమించింది ఇవ్వకుండా కేవలం మిగతా పెన్షన్లను ఇచ్చి హామీలను దాటవేస్తే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అర్హులైన వారికి అందరికీ అన్ని రకాల పెన్షన్ ఇవ్వాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు. ఈ ధర్నా అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ నాయకులు బండారు నరసింహ, ఆకుల ధర్మయ్య, గోపగోని లక్ష్మణ్ గౌడ్, బత్తుల శ్రీశైలం గౌడ్, భావనల పెల్లి స్వామి, బత్తుల లక్ష్మయ్య, సప్పిడి శ్రీనివాసరెడ్డి, సిల్వేరు జంగయ్య, మగుదల రాములు, బాబు, బిక్షపతి, తూర్పునూరి మల్లేశం, పాల్గొనడం జరిగింది.

# సీతారాం ఏచూరి స్ఫూర్తితో విద్యా కాషాయకరణకి వ్యతిరేకంగా పోరాడుదాం

## నలంద డిగ్రీ కళాశాలలో కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి కార్యక్రమం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 12

కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలు, విద్యార్థి ఉద్యమానికి ఆయన చేసిన సేవలు నేటి యువతకు మార్గదర్శకమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకురాలు మేడబోయిన మమత అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకురాలు మేడబోయిన మమత హాజరై సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడబోయిన మమత మాట్లాడుతూ, సీతారాం ఏచూరి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, విద్యార్థి ఉద్యమం నుంచి ఎదిగి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని అన్నారు. 1974లో ఎస్ఎఫ్ఐలో చేరిన ఆయన విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతూ అఖిల భారత స్థాయిలో విద్యార్థి ఉద్యమానికి బలమైన నాయకత్వాన్ని అందించారని తెలిపారు. 1984 నుంచి 1986 వరకు ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడిగా పనిచేసి విద్యార్థి ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. విద్యార్థుల సమస్యలను కేవలం కళాశాల గేట్ల వరకు పరిమితం చేయకుండా, వాటిని దేశ రాజకీయాలు, సామాజిక వ్యవస్థతో అనుసంధానం చేసి చూడాలని సీతారాం ఏచూరి చూపించిన మార్గాన్ని యువత అనుసరించాలని మమత పిలుపునిచ్చారు. సీతారాం ఏచూరి పార్లమెంటులో ఉన్న సమయంలో విద్యార్థులు, యువత, మహిళలు, కార్మికులు, సామాజికంగా వెనుకబడిన వర్గాల సమస్యలపై నిరంతరం తన గళాన్ని వినిపించారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల ఘటన సందర్భంగా విద్యార్థుల హక్కులు, విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తి, విద్యార్థులపై జరుగుతున్న అణచివేత వంటి అంశాలపై ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారని గుర్తుచేశారు. విద్య అనేది వ్యాపార వస్తువు కాదని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని సీతారాం ఏచూరి తన రచనలు, ప్రసంగాల ద్వారా స్పష్టం చేశారని అన్నారు. విద్యా విధానాలపై ఆయన చేసిన విశ్లేషణల్లో విద్య ఎవరి ప్రయోజనాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటుందనే ప్రశ్నను ముందుకు తెచ్చారని తెలిపారు. సీతారాం ఏచూరి రాజ్యసభలో కూడా ప్రజా సమస్యలను బలంగా ప్రస్తావించిన పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందారని, 2005 నుంచి 2017 వరకు రెండు పర్యాయాలు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారని, 2017లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నారని తెలిపారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి, అన్యాయాన్ని ఎదిరించాలి, శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలి, కులం--మతం పేరుతో జరిగే విభజనలను తిరస్కరించాలి, ప్రజాస్వామ్యాన్ని మరియు లౌకిక విలువలను కాపాడాలి --- ఇదే సీతారాం ఏచూరికి నిజమైన నివాళి అని మమత అన్నారు. ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ, సీతారాం ఏచూరి జీవితం విద్యార్థి ఉద్యమానికి ఒక పాఠశాల వంటిదన్నారు. విద్యార్థుల సమస్యలపై పోరాడటంతో పాటు దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక విలువలను పరిరక్షించేందుకు ఆయన జీవితాంతం పోరాడారని అన్నారు. నేటి యువత సోషల్ మీడియా పరిధికే పరిమితం కాకుండా సమాజంలోని సమస్యలను అధ్యయనం చేసి, విద్యార్థుల హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఫీజుల భారాన్ని తగ్గించడం, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు--ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయించడం, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, విద్యార్థులకు భద్రమైన విద్యా వాతావరణం కల్పించడం వంటి సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. సీతారాం ఏచూరి మరణం భారత వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక ఉద్యమాలకు తీరని లోటని, ఆయన చూపిన మార్గంలో విద్యార్థులు, యువత ముందుకు సాగడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని నాయకులు అన్నారు. "ప్రశ్నించే విద్యార్థి... పోరాడే విద్యార్థి... సమాజాన్ని మార్చే శక్తి." "కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాల సాధన కోసం విద్యార్థి యువత ముందుకు సాగాలి. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సృజన మండల నాయకులు మల్లేష్ , అరవింద్, ఆకాష్, మోనోర్ కళాశాల విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# చందంపేట సమస్యలపై ఎమ్మెల్యే బాలు నాయక్‌కు సర్పంచ్ సాధిక్ వినతి --

**గ్రంథాలయం, పల్లె దవాఖాన పనులు పూర్తి చేయాలని ఆదేశాలు**

**అచ్చంపేటపట్టి--తీగలచెరువు రహదారికి అధికారుల చర్యలకు ఎమ్మెల్యే సూచన.**



చందంపేట ఆగస్టు 12 వార్త మిర్రర్::మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మండలంలోని అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. సమావేశానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు హాజరై తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

చందంపేట సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్

ఈ సందర్భంగా చందంపేట గ్రామ సర్పంచ్ ఎం.డి. సాధిక్ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే బాలు నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామంలోని గ్రంథాలయం, పల్లె దవాఖానకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా అచ్చంపేటపట్టి నుంచి తీగలచెరువు వరకు రహదారి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ఆయా ప్రాంతాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని సర్పంచ్ వివరించారు.

అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు

గ్రామ సర్పంచ్ ప్రస్తావించిన సమస్యలపై ఎమ్మెల్యే బాలు నాయక్ సానుకూలంగా స్పందించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, అధికారులతో సమీక్షిస్తూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో, వీడియోగ్రాఫర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షుడు సుక్క స్వామి,



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 12

చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమాచారి ఆధ్వర్యంలో ఈ ఎన్నికల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ నిరంతరం శ్రమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ?గౌరవాధ్యక్షులు తోర్పునూరి సాయిలు గౌడ్, చింతల గణేష్, కత్తుల రవి, భారత మధు, వరగంటి వెంకటేష్, నందగిరి పరమేష్, జక్క చలమంద రెడ్డి, బోడిగే ప్రభాకర్, ?అధ్యక్షుడు సుక్క స్వామి, ?ఉపాధ్యక్షులు ఎర్ర శివ, వరికుప్పల మహేష్?, ప్రధాన కార్యదర్శి వనం రుషి,?కోశాధికారి రోషణగారి రాఘవేంద్ర గౌడ్, ?సహాయ కార్యదర్శి పల్లెర్ల సుజిత్, ?ప్రచార కార్యదర్శి పగడాల శంకర్, ?కార్యవర్గ సభ్యులుమలిగె రవి, పగిళ్ల మహేష్, డాకోజీ వెంకట శివకుమార్, జాజుల రామకృష్ణ, పెడకంటి నాగేంద్రలు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు నూతన కార్యవర్గ ప్రతినిధులు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..



వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా.. ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు. బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు.బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు.

# బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?





రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు. బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు. కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు. బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు. తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు. బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు. బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు. కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు. బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు. తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను

# పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు!



విదేశాల నుంచి వచ్చిన ఓ వృద్ధ దంపతులు వర్చువల్ అరెస్ట్ స్కామ్‌కు గురై రూ.1.4 కోట్లు కోల్పోయారు. ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమని నమ్మించి, పిల్లల ప్రైవేట్ వీడియోలు, మనీలాండరింగ్ ఆరోపణలతో బెదిరించారు. కేరళలో జరిగిన ఈ భారీ సైబర్ మోసంలో, బాధితులను బెయిల్ కోసం డబ్బులు బదిలీ చేయాలని బలవంతం చేశారు. పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు! విదేశాల నుంచి వయసు మళ్లిన భార్యాభర్తలు ఇటీవలె ఇండియాకు వచ్చారు. వారు వచ్చిన కొన్ని రోజులకే వారికి ఓ ఫోన్ కాల్ వచ్చింది. ముంబై క్రైమ్ బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నామంటూ.. మీ పిల్లల ప్రైవేట్ వీడియోలు ఉన్నాయని, అలాగే మీ భార్య పేరుతో రిజిస్టర్ అయిన ఓ ఫోన్ నంబర్‌తో సైబర్ క్రైమ్ జరుగుతుందంటూ భయపెట్టారు. దీంతో హడలిపోయిన ఆ వృద్ధ దంపతులకు ఏం చేయాలో కూడా అర్థం కాలేదు. తమకు ఫోన్ చేసిన వాళ్లు ఏం చెబితే అది చేసుకుంటూ పోయారు. అలా ఏకంగా రూ.1.4 కోట్లు నష్టపోయారు. ఈ మోసం కేరళలోని కేరళలోని పతనంతిట్టలో చోటు చేసుకుంది. వర్చువల్ అరెస్ట్ పేరుతో ఈ భారీ మోసం జరిగింది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. మల్లపల్లిలోని కిజక్కేల్ హౌస్‌కు చెందిన డేవిడ్ పి.మాథ్యూ, అతని భార్య షిర్లీ ఇటీవలె అబుదాబి నుంచి వచ్చారు. ఈ క్రమంలోనే వారికి ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులం అంటూ మోసగాళ్ళు ఫోన్ చేశారు. మీ పిల్లల అశ్లీలత, మనీలాండరింగ్ వంటి తీవ్రమైన నేరాలలో పాల్గొన్నారని ఆరోపించారు. షిర్లీ పేరు మీద రిజిస్టర్ అయిన ఫోన్ నంబర్ ద్వారా అభ్యంతరకరమైన కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నారని, చెంబూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పి మోసగాళ్ళు ఆ జంటను బెదిరించారు. వెంటనే బెయిల్ డబ్బును బదిలీ చేయకపోతే, అరెస్టు చేస్తామని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ కేసులో వారు ఇప్పుడు "వర్చువల్ అరెస్ట్"లో ఉన్నందున, ఎవరితోనూ మాట్లాడవద్దని నమ్మించారు. వ్యాపారవేత్త నరేష్ గోయల్ కు సంబంధించిన బ్యాంకు ఖాతా నుంచి షిర్లీ ఖాతా కింద రూ.20 లక్షలు బదిలీ అయ్యాయని, సీబీఐ, ఈడీ వారి లావాదేవీలను పర్యవేక్షిస్తున్నాయని మరో వ్యక్తి ఫిర్యాదు